క్లుప్తంగా

వేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కె.కె.రాజు

సీతంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నాయకుడు కొణతాల రేవతీరావు ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. 26వ వార్డు అక్కయ్యపాలెం మెయిన్ రోడ్‌లో ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలపై ఆరా



స్థానికులతో మాట్లాడుతున్న కె.కె.రాజు

మద్దిపాలెం: గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాధవధార, మురళీనగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజల వద్దకు వెళ్లి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తానని కె.కె.రాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, ఎస్ఈ వేణుగోపాల్, డీఈ భరణి, ఏఈలు, పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, జేసీఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు బగాది విజయ్, ఏవీఎన్ రాజు, ఆదిరెడ్డి శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లలితా పీఠంలో పాశుర విన్నపం

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా బుధవారం పాశుర విన్నపం జరిగింది. గోదాదేవికి పంచామృతాభిషేకం, వేంకటేశ్వర స్వామి, అమ్మవార్లకు అర్చన, బాలభోగ నివేదన నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల 23న ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్టు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

23న ఉత్తర ద్వార దర్శనం

సీతమ్మధార: నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రసన్న వేంకటేశ్వరుడికి ప్రధాన అర్చకుడు రాజాస్వామి బృందం చే ప్రత్యేక పూజలు చేశారు. కాలభైరవ జన్మనక్షత్రం సందర్భంగా భక్తులు నెయ్యి దీపాలు వెలిగించారు. ఆలయ ఈవో పైలా శేఖర్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.

రూ.కోట్లతో 'అభివృద్ధి'కి శ్రీకారం



కప్పరాడలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు కంచరపాలెం పరిధి కప్పరాడ, పెదకొత్తూరు, జగ్జీవన్ నగర్, అరుంధతినగర్ కొండవాలు ప్రాంతాల్లో రూ.1.33 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. వీటికి బుధవారం మేయర్ గొలగాని హరి వెంకటకుమారితో కలిసి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జోన్-5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, వార్డు కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరి, ఈఈ రాజు, డీఈ భరణికుమార్, ఏఈ చాణుక్య, వార్డు నాయకులు అప్పారావు, గురువోజీ, సుకుమార్, విజయ్, సురేష్, రాఘవులు, రమేష్, కనకరాజు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

కంటెంట్‌తో మెరుగ్గా బోధన



కప్పరాడ స్కూల్‌లో విద్యార్థినితో మాట్లాడుతున్న విద్యా శాఖ కమిషనర్ సురేష్‌కుమార్

కంచరపాలెం: ఐఎఫ్‌పీ ప్యానల్స్, బైజూస్ కంటెంట్‌ను వినియోగించుకుంటూ విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఐఏఎస్ అధికారి సురేష్‌కుమార్ సూచించారు. ఐటీఐ కూడలిలోని కప్పరాడ జీవీఎంసీ హైస్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించారు. వివిధ సబ్జెక్టులపై విద్యార్థుల విషయ పరిజ్ఞానం, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. తరగతుల్లో ఐఎఫ్‌పీ ప్యానల్ బోర్డుల వాడకం, బైజూస్ కంటెంట్‌ను వినియోగించుకుంటూ జరుగుతున్న బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యా లక్ష్యాల సాధనకు తగు సూచనలిచ్చారు.

- కప్పరాడ ప్రాథమిక పాఠశాలలో బాల్యం కేంద్రాన్ని ఐఏఎస్ అధికారి సురేష్‌కుమార్ సందర్శించి, విద్యార్థులతో ఆల్ఫాబెట్స్ రాయించారు. ఒకటో తరగతి విద్యార్థుల చేత వ్యక్తిగతంగా కూడికలు చేయించారు. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి తగు సూచనలిచ్చారు. ఉపాధ్యాయుల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు చేపట్టాలని జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీసీ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయమాలిని తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్, కె.కె.రాజుకు రుణపడి ఉంటా..



కె.కె.రాజును శాలువాతో సత్కరిస్తున్న ఈశ్వరి

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజులకు తాను రుణపడి ఉంటానని రాష్ట్ర చేనేత విభాగం కమిటీ అధికార ప్రతినిధి ఈశ్వరి తెలిపారు. పార్టీ తన కష్టాన్ని గుర్తించి అధికార ప్రతినిధిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. ఈమేరకు బుధవారం ఆమె బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో కె.కె.రాజును శాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన అన్నారు. కిరణ్‌రాజు, బులుసు జగదీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

24న శెట్టిబలిజల వన సమారాధన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంపంగి శ్రీనివాసరావు

సీతంపేట: ఈ నెల 24న విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉక్కునగరం నెహ్రూ పార్కులో జరగనున్న యాత, శెట్టి బలిజ, గౌడ, శ్రీశైన, ఈడిగ కులస్తుల వన సమారాధనను విజయవంతం చేయాలని సింహాచలం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సంపంగి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సీతంపేటలోని ఆయన కార్యాలయంలో బుధవారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత, శెట్టిబలిజ, గౌడ, శ్రీశైన, ఈడిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న పిక్నిక్‌కు సంఘస్తులందరూ కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ పాల్గొని సంఘ పురోభివృద్ధికి సలహాలు, సూచనలు ఇచ్చి పారిశ్రామిక ప్రాంతంలో మన కులస్తుల ఐక్యత, చైతన్యం నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. వివరాలకు 97018 37172, 93999 90345 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నెల్లి సాధూరావు, చెల్లిబోయిన నాయుడు, పోలవరపు రమణబాబు, యలమంచిలి మంగరాజు, కడలి సుబ్బారావు పాల్గొన్నారు.

ఉపకరణాలకు 300 మంది దివ్యాంగుల దరఖాస్తు



దివ్యాంగుడి ఉపకరణాల కోసం పరిశీలిస్తున్న సిబ్బంది

సీతంపేట: దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని బీజేపీ పార్వతీపురం ఇన్‌చార్జి ఎస్.వి.ఎస్.ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆలీముకో జిల్లా యంత్రాంగం, రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రధాని మోదీ ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారన్నారు. సుమారు 300 మంది దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు చేశారు. వారికి ఆరు నుంచి 8 వారాల్లో ఉపకరణాలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, పుట్ట గంగయ్య, రామ్‌కుమార్, దానేష్, దుర్గరాజు, జోన్-3 కమిషనర్ విజయలక్ష్మి, ఏపీడీ దుర్గాప్రసాద్, కో ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ పాల్గొన్నారు.

క్లాస్-4 సిబ్బందికి దుస్తుల పంపిణీ



సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

సీతమ్మధార: క్రిస్మస్‌ను పురస్కరించుకుని బుధవారం సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో క్లాస్-4 సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథి జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ చేతుల మీదుగా దుస్తులు అందించారు. సిబ్బందికి ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వీఆర్వోలు, సిబ్బందిని ప్రశంసించారు. కార్యాలయంలో జరుగుతున్న ఆధునికీకరణ పనులను జేసీ పరిశీలించారు. డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల, తహసీల్దార్‌లు శ్యామప్రసాద్, ఆనంద్‌కుమార్, జయ, ల్యాండ్ అక్విజేషన్ శ్యామ్‌కుమార్, రమణయ్య, రిటైర్డు తహసీల్దార్ సత్తి నాగేశ్వరరెడ్డి, డీటీలు చేతన్, త్రినాథ్, ఆర్ఐ ఇబ్రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల పోటీల సందడి



టాస్ వేసి కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో ఉత్తర మహిళా విభాగం, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథి నెడ్‌క్యాప్ చైర్మన్, పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ఈ పోటీలు ప్రారంభించి మాట్లాడారు. గురువారం పార్టీ కార్యాలయ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం, పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలకు మేలు జరిగేలా జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుస్తారని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సారిపల్లి గోవింద్, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకటరమణ, ఆళ్ల లీలావతి, కె.వి.ఎన్.శశికళ, బర్కత్ అలీ, మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, వార్డు ఇన్‌చార్జిలు పీలా వెంకటలక్ష్మి, నీలి రవి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతి సాధనకు కృషి



పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అల్లు శంకరరావు

మురళీనగర్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థిక ప్రగతి సాధించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు తెలిపారు. వార్డులోని 1086279 సచివాలయం మురళీనగర్ సెక్టర్-3లో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును, పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర భట్రాజుల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.రవికుమార్, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఐ.రవికుమార్, వార్డు సీనియర్ నాయకులు ఎ.శ్రీనివాసరావు, వార్డు యూత్ అధ్యక్షుడు ఎల్.వి.సుధాకర్, బీసీ విభాగం అధ్యక్షుడు కె.ఢిల్లీరావు, ఎస్.శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్లు సీహెచ్ శ్రీను, ఆర్.వెంకటరావు, వార్డు నాయకులు ఆచారి, ఏసు, శంకర్ పాల్గొన్నారు.

వీధిలైట్ల నిర్వహణ పరిశీలన



వీధిలైట్లను పరిశీలిస్తున్న బ్రిడ్జ్ అండ్ రూఫ్ సభ్యులు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 42వ వార్డు రైల్వే న్యూకాలనీ తదితర ప్రాంతాల్లో వీధిలైట్ల నిర్వహణ, వాటి పరిస్థితిని బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆళ్ల శ్రీనివాసరావుతో కలిసి బ్రిడ్జ్ అండ్ రూఫ్ సిబ్బంది పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వీధిలైట్ల నిర్వహణపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరెడ్డి, జోనల్ ఇంజినీర్ పి.రాజేష్, సూపర్‌వైజర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.